ప్రజాశక్తి

బుధవారం 16 నవంబర్ 2022 8 పేజీలు





గుంటూరు పల్నాడు

వాడీవేడిగా జెడ్‌పి భేటి

- ఎమ్మెల్యేలు, ఎంపిలంతా డుమ్మా
- పల్నాడు, బాపట్ల జిల్లాల కలెక్టర్లు గైర్హాజరు
- ఉన్నతాధికారులు లేకపోవడంపై సభ్యుల అసంతృప్తి



సమావేశంలో మంత్రులు మేరుగ నాగార్జున, విడదల రజిని, జెడ్‌పి చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం వాడీవేడిగా జరిగింది. సమావేశానికి చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా అధ్యక్షత వహించారు. ఉమ్మడి జిల్లా పరిషత్ సమావేశానికి గుంటూరు జిల్లా కలెక్టర్ ఒక్కడే హాజరవగా పల్నాడు, బాపట్ల జిల్లా కలెక్టర్లు రాకపోవడంపై సభ్యులు తీవ్ర అసంతృప్తివ్యక్తం చేశారు. కనీసం జెసిలైనా రావాల్సి ఉందని, ఐఎఎస్ అధికారులు బాధ్యతతో కూడిన సమాధానం ఎంతో కొంత ఉపయోగపడతాయని ఎమ్మెల్సీ లక్ష్మణరావు అన్నారు. సమావేశానికి ఎమ్మెల్యేలు, ఎంపిలు హాజరు కాలేదు. నలుగురు ఎమ్మెల్సీలే హాజరయ్యారు. వచ్చే సమావేశానికి పల్నాడు జిల్లా కలెక్టరు, జెసి హాజరయ్యేలా చూస్తానని మంత్రి విడదల రజనీ హామీ ఇచ్చారు. వ్యవసాయ, విద్య, వైద్య ఆరోగ్యశాఖలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆస్పత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది లేకపోవడంపై సభ్యులు ప్రముఖంగా ప్రస్తావించారు. వేదికపైన ఉన్న మంత్రి విడదల రజనీ స్పందిస్తూ గత మూడేళ్లలో 45 వేల మందిని నియమించామని, ప్రతి పిహెచ్‌సిలో ఇద్దరు వైద్యులు, 10 మంది సిబ్బంది ఉండేలా చూస్తున్నామని చెప్పగా పలు పిహెచ్‌సిల్లో వైద్యులు లేరని జెడ్‌పిటిసి, ఎంపిపిలు ప్రస్తావించడంతో విస్తుపోవడం మంత్రి వంతైంది. ప్రధానంగా భట్టిప్రోలు పిహెచ్‌సిలో ఏడాదిగా వైద్యులు ▶ 2లో



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

అస్తమించిన బుర్రిపాలెం బుల్లోడు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రముఖ సినీనటుడు, సూపర్ స్టార్ కృష్ణ మృతితో ఉమ్మడి గుంటూరు జిల్లా దిగ్భ్రాంతికి గురైంది. గుంటూరు జిల్లా తెనాలి మండలం బుర్రిపాలెంలో 1943 మే 31న జన్మించిన ఘట్టమనేని కృష్ణకు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు, రాజకీయ ప్రముఖులతో సన్నిహిత సంబంధాలున్నాయి. పదోతరగతి వరకూ తెనాలి తాలూకా హైస్కూల్‌లో చదివిన ఆయన ఇంటర్, ఏలూరులో చదివారు. 1984లో రాజీవ్‌గాంధీతో ఏర్పడిన స్నేహంతో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. 1989లో ఆయన జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కాంగ్రెస్ తరుపున విస్తృత ప్రచారం చేయడం ద్వారా జిల్లాలోని కాంగ్రెస్ నాయకులతో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సూపర్ స్టార్ కృష్ణకు అభిమానులు పెద్ద సంఖ్యలో ▶ 2లో



తెనాలిలో నివాళులర్పిస్తున్న అభిమానులు

వార్డెన్‌పై చర్యలకు మంత్రి ఆదేశం

బాలికల గురుకులంలో ఆకస్మిక తనిఖీ 2లో



మాట్లాడుతున్న కంచుమాటి అజయ్‌కుమార్

19న ఎఐకెఎస్ రాష్ట్ర సదస్సు

జయప్రదం చేయాలని అఖిలపక్ష రైతు, ప్రజా సంఘాలు పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో ఈనెల 19, 20 తేదీల్లో ఆలిండియా కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాల నేపథ్యంలో మొదటి రోజు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే రాష్ట్ర సదస్సు జయప్రదానికి అఖిలపక్ష రైతు సంఘాలు, కార్మిక, ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు మంగళవారం బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు గుంటూరులో జరుపుకోవటం, ఆనాటి ▶ 2లో

అక్రమ పునాదులపై శ్రీ భ్రమర



గుండ్లకమ్మ నది వద్ద ఏర్పాటు చేసిన మోటార్లు

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక మార్కాపురం రోడ్డులోని గుంటూరు-కర్నూలు జాతీయ రహదారి పక్కనున్న శ్రీ భ్రమర టౌన్‌షిప్ ప్రైవేట్ లిమిటెడ్ వెంచర్ నిర్వాహకులు అక్రమాలకు పాల్పడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ విద్యుత్, తాగునీటి చౌర్యానికి పాల్పడుతున్నారు. సుమారు 100 ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ టౌన్‌షిప్‌నకు సమీపంలోనే గుండ్లకమ్మ నది ఉండడంతో నది నుండి నీటిని అక్రమంగా తరలిస్తున్నారు. అధునాతన వసతులు.. అందమైన పచ్చదనం అంటూ రూ.కోట్లల్లో ప్లాట్ల వ్యాపారం చేసి టౌన్‌షిప్‌లో గృహాలు నిర్మిస్తున్న యాజమాన్యం ఇందుకు అవసరమైన నీటిని గుండ్లకమ్మ నది నుండి అక్రమంగా తరలిస్తున్నారు. ఈ తంతు ▶ 2లో

19న ఎఐకెఎస్ రాష్ట్ర సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

ఎఐకెఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు జిల్లా వాసి ఎన్.జి.రంగా కావటం గర్వకారణమన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వంలో రైతులు రైతు వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టగలిగారని, అయితే ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీల అమలుకు, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలుకు, రైతుల ఆత్మహత్యల నివారణకు మరోసారి పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు మాట్లాడుతూ వ్యవసాయ రంగం రోజురోజుకు సంక్షోభంలోకి కూరుకుపోతోందని, కష్టపడి పండిస్తున్న పంటలకు తెగుళ్ల సోకి రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. స్వామినాథన్ కమిషన్ సిపాసులు అమలు చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని ప్రభుత్వాలను కోరారు. ఢిల్లీ రైతు ఉద్యమానికి తలొగ్గిన మోడీ మద్దతు ధరల చట్టం చేస్తానని, విద్యుత్ చట్ట సవరణ నుండి వ్యవసాయ రంగాన్ని మినహాయిస్తానని, ఇంకా అనేక హామీలు ఇచ్చి నెరవేర్చ లేదన్నారు. వాటి సాధనకు కౌన్సిల్ సమావేశాల్లో కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. సమావేశంలో అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాల నాయకులు పి.శివాజీ, వి.నరసింహారావు, కె.శ్రీధర్‌రావు, బి.సూరయ్య చౌదరి, ప్రొఫెసర్ వేణుగోపాలరావు, జె.రామారావు, వై.నేతాజీ, ఎల్.అరుణ, ఇ.అప్పారావు, బి.శ్రీనివాసరావు, కె.శివరామిరెడ్డి మాట్లాడారు.


బాలికకు బహుమతి అందచేస్తున్న కృష్ణకాంత్

చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డు, నగరాలులో గుంటూరు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాల బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు. రన్నింగ్, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, పాటలు, డ్రాయింగ్ కాంపిటీషన్ తదితర ఆటల పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందచేశారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కష్ణకాంత్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఎస్.పద్మ పాల్గొని మాట్లాడుతూ చాచా నెహ్రూలాగా పిల్లలు మంచి ప్రవర్తనతో మెలగాలని, మంచి పనులు చేయాలని, తోటి వారికి సహాయ పడుతూ, ఉత్తమ పౌరులుగా ఎదగాలని అన్నారు. మహిళా సంఘం నగర అధ్యక్షురాలు జి.రమణ, స్థానిక ఐద్వా నాయకులు దివ్య, హసీదున్, హస్రిపూన్ బి, జిలేఖాబి, మాబి పాల్గొన్నారు.

అక్రమ పునాదులపై 'శ్రీ భ్రమర'

(మొదటి పేజీ తరువాయి)

మూడేళ్లుగా నడుస్తున్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతంలో వేల ఎకరాల పంట సాగు నీటితోపాటు అనేక గ్రామాలకు రక్షితనీటి పథకాలకు నీటిని సరఫరా చేస్తారు. వ్యవసాయానికి మినహా మరే ఇతర అవసరాలకైనా గుళ్లకమ్మ నుండి నీటిని తరలించాలంటే మైనర్ ఇరిగేషన్ శాఖ అనుమతి తప్పనిసరి. ఈ తరహాలో భ్రమర వెంచర్ నీటిని వాడుకోవాలంటే అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే నిర్వాహకులు అనుమతులేమీ పొందకుండానే నదిపై మోటారు పంపుసెట్టు ఏర్పాటు చేశారు. అక్కడి నుండి పైపుల ద్వారా నీటిని ప్రతిరోజూ భారీగా తరలించారు. దీంతో తాగునీటి పథకాలు, పొలాలు, పశుగ్రాస క్షేత్రాలకు నీరు సరిగా అందలేదు. దీనిపై మైనర్ ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజినీర్ మురళిని వివరణ కోరగా గుళ్లకమ్మ నుండి నీటి తరలింపు కోసం భ్రమర టౌన్‌షిప్స్‌కు ప్రైవేట్ లిమిటెడ్ వెంచర్‌కు అనుమతులు లేవని స్పష్టం చేశారు. యాజమాన్యం అక్రమ చర్యలపై చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా కోసం వేసిన లైను నుండిసైతం విద్యుత్‌ను మూడేళ్లుగా అక్రమంగా వినియోగిస్తున్నారని, ఇందుకు విద్యుత్ శాఖ వినుకొండ రూరల్ ఎఇని ప్రలోభపెట్టారని ఇటీవల విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడైంది. విద్యుత్ చౌర్యంపై అధికారులు కేసు నమోదు చేసి రూ.10 లక్షల జరిమానా విధించారు. ఎఇపై సస్పెన్షన్ వేటు వేశారు.

షూటింగ్ బాల్ జిల్లా జట్లు ఎంపిక

ప్రజాశక్తి-సత్తెపల్లి రూరల్


ఎంపికైన జిల్లా జట్టు

గుంటూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గుంటూరు జిల్లా సీనియర్ బాలబాలికల జట్లు ఎంపికలు మంగళవారం నిర్వహించారు. వివిధ ప్రాంతాలనుండి సుమారు 70 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేయడం జరిగింది. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 18 ,19 తేదీలలో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటారని గుంటూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి కోనంగి కిరణ్ కుమార్ తెలిపారు. ఎంపికలను వ్యాయామ ఉపాధ్యాయులు కే.సునీత, యన్.ప్రసన్న పి.శశికళ తదితరులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోక సోమనాథ్ సాగర్ కంప్యూటర్స్ , సెక్యూరిటీస్ యజమాని మామిడి సాగర్, వ్యాయామ ఉపాధ్యాయులు లాకు పిచ్చయ్య, షేక్.ఆదం షఫీ, జె. రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.సీనియర్ బాలురు జట్టు. గుడిపూడి శివకృష్ణ, డి.నవీన్ (గుడిపూడి) ,వై.కృష్ణ ప్రసాద్, ఇనిమెట్ల, జి నాగరాజు, ఇనిమెట్ల,ఎస్.కమల్ నకరికల్లు, వి.నరేష్ వెన్నాదేవి,. యస్.గోపీనాథ్ నందిగామ, బి.శేఖర్ సత్తెనపల్లి, కె.నాగార్జున ముప్పాళ్ళ, జి.నాగ హనుమ గుడిపూడి, యల్. సాయి ఇనిమెట్ల,బి.మనోహర్ సత్తెనపల్లి,స్టాండ్ బై వై.శామ్యూల్, యమ్.వంశీలు ఎంపికైయ్యారు. బాలికల టీమ్‌లో వై. లావణ్య రేపల్లె, ఏ. చంద్రిక భట్టిప్రోలు, కె.లీలా ఇందు సత్తెనపల్లి, కె.శిరీష గుడిపూడి, యన్.రమ్య నందిగామ, యస్. భార్గవి సత్తెనపల్లి, ఎ.గాయత్రి మాదల, వై.ప్రవల్లిక సత్తెనపల్లి, టి.హారిక సత్తెనపల్లి, పి.సుచరిత సత్తెనపల్లి, కావ్య శ్రీ మాదల, యమ్. గౌతమి గణపవరంలు ఎంపికైయ్యారు.

ఆస్తమించిన బుర్రిపాలెం బుల్లోడు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. ఆయన పలుమార్లు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు తన అభిమానులను ప్రత్యేకంగా కలిసేవారు. మంగళగిరిలో ఆయన కొన్ని సినిమాలు తీశారు. సాహసగాళ్లు, పట్నవాసం, పల్నాటి సింహం, రక్తతర్పణం తదితర సినిమాల షూటింగ్ జిల్లాలోనే జరిగాయి. అప్పట్లో హీరో కృష్ణను చూసేందుకు పెద్దసంఖ్యలో ప్రజలు వచ్చే వారని మంగళగిరికి చెందిన టి.మహేష్ యాదవ్ తెలిపారు. ఆయన కృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులుగా పలు సేవా కార్యక్రమలు నిర్వహించారు. మంగళగిరికి చెందిన ఫేవరేట్ టైలరు మొహమ్మద్ ఆలీ కుట్టిన బట్టలంటే కృష్ణకు అమితమైన ఇష్టమని చెబుతారు. ఆంధ్ర రాష్ట్ర కోసం పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో ఆనాటి సినీ కళాకారులు ఎవరు ముందుకొచ్చి దీక్షలకు సహకరించకున్నా శ్రీరాములకు మద్దతుగా కృష్ణ దీక్ష శిబిరంలో దీక్షకు కూర్చున్నారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు చెప్పారు. కృష్ణకున్న తెగువ, ధైర్యం సినీ పరిశ్రమలో ఎవ్వరికీ లేవన్నారు.

వాడీవేడిగా జెడ్‌పి భేటి

(మొదటి పేజీ తరువాయి)

లేరనే అంశాన్ని తాను మూడోసారి ప్రస్తావిస్తున్నానని, అయినా మార్పు లేదని జెడ్‌పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి అన్నారు. ఆ తరువాత సమావేశంలోకి వచ్చిన మంత్రి మేరుగ నాగార్జున భట్టిప్రోలు పిహెచ్‌సి పరిస్థితిని అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వైద్యులు, సిబ్బందిని వెంటనే నియమించాలని కోరారు. ఫిరంగిపురం, అమరావతి, మేడికొండూరు, రెంటచింతల, దుర్గి, మాచర్ల తదితర జెడ్‌పిటిసి, ఎంపిపిలు కూడా తమ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో వైద్యుల కొరత, సిబ్బంది అందుబాటులో లేకపోవడంపై ప్రశ్నించగా మంత్రి నీళ్లు నమిలారు. ఏదో సాకులు చెప్పి సమాధానం దాటవేయడం కన్పించింది. ఫిరంగిపురంలో ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ఒక్కరే ఉండటంతో 104 వాహనంలోని వైద్యున్ని పనిచేయమని కోరినట్టు తెలిపారు.

ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఎయిమ్స్‌కు నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. వైద్యులు, పారామెడికల్ సిబ్బంది నియామకాలు భారీగా చేపడుతున్నా వైద్య సేవలు మెరుగుపడటం లేదన్నారు. మంత్రి సమాధానమిస్తూ ఎయిమ్స్‌కు రూ.7.74 కోట్లతో ఆత్మకూరు చెరువు నుంచి నీటిని సరఫరాకు నిర్మాణ పనులు చేపట్టినట్టు తెలిపారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఇటీవల శంకుస్థాపన చేసిన ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణం ఎప్పటికిపూర్తవుతుందని ప్రశ్నించగా త్వరగా పూర్తి చేయించడానికి చర్యలు తీసుకుంటున్నట్టు సూపరింటెండెంట్ ప్రభావతి తెలిపారు.

విద్యా శాఖ పనితీరు మెరుగుపడాలి : లక్ష్మణరావు

ఉమ్మడి జిల్లాలో విద్యాశాఖ అధికారుల పనితీరు మెరుగు పడాలని ఎమ్మెల్సీ లక్ష్మణరావు కోరారు. కాకుమానులో సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో విద్యార్థులకు కనీసం తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బాలికలే బక్కెట్లతో బయట నుంచి తెచ్చుకుంటున్నారని, సరైన ప్రహరీ లేదని తెలిపారు. అమరావతిలో గురుకులం హాస్టల్లో మెను అమలు కావడం లేదని ఎంపిపి హనుమంతరావు చెప్పారు. అమరావతిలో జెడ్‌పి హైస్కూలు మంజూరు చేయాలని లక్ష్మణరావు కోరారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో గతం కంటే పరిస్థితులు మెరుగుపడుతున్నాయని అన్నారు. అధికారులు తరచూ పాఠశాలలను తనిఖీ చేయాలన్నారు. స్థానికంగా ఉండని వార్డెన్స్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలలకు అవసరమైన నిధుల మంజూరుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గురుకులాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తెచ్చి పరిష్కరించాలని సాంఘిక సంక్షేమ శాఖాధికారులకు మంత్రి నాగార్జున సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అన్ని స్థాయిల్లోనూ ప్రొటోకాల్ పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.

ంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించామని, ఎక్కడైనా ఖాళీలుంటే మరోసారి పరిశీలించి భర్తీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాకుమాను హాస్టల్లో సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామని, వైద్యాధికారులతో నిత్యం సమీక్షిస్తున్నామని తెలిపారు. గుంటూరు ఛానల్ విస్తరణకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని, త్వరలోనే భూ సేకరణ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన అంశాలపై చర్యలు తీసుకుని తమకు నివేదించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మండలిలో ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, డొక్కా మాణిక్య వర ప్రసాద్, జెడ్‌పి సిఇఒ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


భోజనాన్ని పరిశీలిస్తున్న మంత్రి మేరుగ నాగర్జున

వార్డెన్‌పై చర్యలకు మంత్రి ఆదేశం

బాలికల గురుకులంలో మేరుగ నాగార్జున ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాశక్తి - అమరావతి

హాస్టల్‌కు సరిగా రాకుండా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారనే కారణంగా మండల కేంద్రమైన అమరావతిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలిక గురుకుల పాఠశాల హాస్టల్ వార్డెన్‌పై శాఖా పరమైన చర్యలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ఆదేశించారు. హాస్టల్‌ను మంళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి స్థానిక పరిస్థితులపై వాకబు చేశారు. గుంటూరులో ఉండే వార్డెన్ రెండ్రోజులకోసారి వస్తుంటారని తెలిసి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలో పిల్లల సంఖ్య, హాజరు శాతం, విద్యార్థినులు-ఉపాధ్యాయుల నిష్పత్తి, తదితర అంశాలపై ప్రిన్సిపాల్‌తో మాట్లాడారు. విద్యాబోధన, మెనూ ప్రకారం భోజన విషయాలపై విద్యార్థినులతో మాట్లాడారు. వంటశాల, భోజన హాలను పరిశీలించడంతోపాటు భోజన నాణ్యతనూ రుచి చూసి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ఎంపిపి ఎం.హనుమంతురావు, ఎంపిడిఒ పి.మాధురి, ఎంఇఒ ఎం.శ్రీనివాసరావు, వైస్ సర్పంచ్ నిమ్మా విజయసాగర్‌బాబు, జి.కుమారి, బి.హనుమంతరావు ఉన్నారు.



హోంగార్డు దంపతులకు సత్కారం

ప్రజాశక్తి - నరసరావుపేట

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 1992లో హోంగార్డుగా చేరి ప్రస్తుతం అనారోగ్యంతో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందిన ఎల్.జె మోహనరావుకు పోలీస్ శాఖ తరపున రూ.5.41 లక్షలను పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి మంగళవారం అందించారు. ఈ సందర్భంగా మోహనరావు దంపతులను సత్కరించారు. భవిష్యత్‌లోనూ అండగా ఉంటామని చెప్పారు. హోం గార్డు సిబ్బంది శాఖాపరమైన సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్న ఆర్ఐ రవికిరణ్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) జి.బిందుమాధవ్, అదనపు ఎస్పీ (ఏఆర్) రామచంద్రరాజు, ఎఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ పాల్గొన్నారు.

బిందు ప్రియకు టిపిపి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - నరసరావుపేట



టిడిపి మహిళా విభాగం మండల అధ్యక్షులైన జొన్నల గడ్డకు చెందిన కొరిటాల బిందుప్రియ భర్త మస్తాన్‌రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ క్రమంలో ఆ కుటుంబాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఇతర నాయకులు మంగళవారం పరామర్శించారు. వీరిలో ఎన్.చిన్నసుబ్బయ్య, కె.కోటి సుబ్బారావు, పి.వెంకట రామిరెడ్డి, జె.హనుమంతరావు, హరికృష్ణ ఉన్నారు.

రైల్లోంచి జారి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

వేగంగా వెళ్తున్న రైల్లోంచి గుర్తు తెలియని వ్యక్తి జారి పడి మృతి చెందిన సంఘటన సత్తెనపల్లి -రెడ్డిగూడెం మధ్య రాయనీ స్పిన్నింగ్ మిల్లు సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. రైలు పట్టాలు పక్కన గుర్తు తెలియని మృతి దేహం పడి వుందన్న సమాచారం మేరకు రైల్వే పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బీహార్ కుచెందిన వ్యక్తి గా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వివరాలకు రైల్వే ఏఎస్ఐ వెంకట్రావు సెల్ నెంబర్ 7780171069 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు

ప్రజాశక్తి -మేడికొండూరు



పల్లపు సుబ్బారావు

బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని జంగంగుంట్ల పాలెం వద్ద మంగళవారం జరిగింది. గుంటూరు నుండి ద్విచక్ర వాహనంపై సత్తనపల్లి వైపు వెళుతున్న గుంటూరు నల్లచెరువుకు చెందిన పల్లపు సుబ్బారావు మార్గ మధ్యలో జంగంగుంట్ల పాలెం సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్టిసి బస్సు ముందు ఉన్న ఆటోని తప్పించబోయి, ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సుబ్బారావుకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు అతనిని 108 సహాయముతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	:	36,450
మిర్చి ఎగుమతి	:	37,334
మిర్చి నిల్వ	:	11,365

మిర్చి ధరలు

రూపాయలలో

334	11000- 27000
నెం-5	19000 - 24000
273	22000-26000
341	15000- 27000
4884	22000 - 22000
నాన్ ఏసి	
తేజ	8500- 24500
బడిగె	13000- 28000
దేవనూర్ డీలక్స్	22000- 27000
తాలుకాయలు	4700- 13500
ఏసి	
334	20000- 28000
నెం-5	27500- 27500
273	27000- 27000
341	18500- 27500
తేజ	9000- 23500
బడిగె	15000- 28000
దేవనూర్ డీలక్స్	19500- 24500
తాలుకాయలు	5,800 - 12,000

సినీ నటుడు కృష్ణకు ఘన నివాళి



తెనాలిలో మా ఏపి బృందం



నివాళులర్పిస్తున్న మంగళగిరి అభిమానులు



తెనాలి



సత్తెనపల్లి



ఎఎన్‌యు

ప్రజాశక్తి-తెనాలి

సినీ రంగంలో అనితరసాధ్యమైన విజయాలను సొంతం చేసుకున్న సూపర్ స్టార్ కృష్ణ మృతి అటు సినీపరిశ్రమకు, ఇటు తెనాలి కళారంగానికి తీరని లోటని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. మంగళవారం తెల్లవారు జామున కృష్ణ మృతిచెందారన్న వార్తను తెలసుకోని స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో కృష్ణ సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు టి.హరిప్రసాద్, ఈదర వెంకటపూర్ణచంద్, జె.మహేష్, గిరిగణేష్ తదితరులు పాల్గొన్నారు. తెనాలి బండ్‌పై కృష్ణ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యేను కోరనున్నట్లు స్థానిక చెంచుపేట రత్నా ఫార్చ్యూన్ కల్యాణ మండపంలో నిర్వహించిన సంతాప సభలో మా ఏపి వ్యవస్థాపకులు దిలీప్ రాజా తెలిపారు. అనంతరం కృష్ణ చిత్రపటానికి నివాళులర్పించారు. ఏపి ఫిలం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు అంబటి మధుమోహనకృష్ణ , పి.నాగేశ్వరరావు, మహ్మద్ రహంతుల్లా, పిచ్చిరెడ్డి, మిలటరి ప్రసాద్, రమణయ్య, సురేష్‌బాబు పాల్గొన్నారు తెలుగు సినీ రంగంలో సూపర్‌స్టార్ కృష్ణ చెరగని ముద్రవేశారని దర్శకులు కనపర్తి రత్నాకర్ అన్నారు. స్థానిక టాలెంట్ ఎక్స్‌ప్రెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. **సత్తెనపల్లి :** సత్తెనపల్లి సూపర్ స్టార్ కష్ణ అభిమాన సంఘం ప్రధాన కార్యదర్శి బాలనాగు శివ ఆధ్వర్యంలో సత్తెనపల్లి గాంధీ బొమ్మల సెంటర్లో మంగళవారం ఏర్పాటు చేసిన సంతాప సభలో కృష్ణ చిత్ర పటానికి ప్రముఖ న్యాయవాది ఎమ్.వి. సుబ్బారెడ్డి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. సూర్యసైదా, సాయి చరణ్ రంగా, భవిరిశెట్టి శ్రీను, కారంశెట్టి సుబ్బారావు, తదితర అభిమానులు పాల్గొని నివాళులర్పించారు. **మంగళగిరి:** హైదరాబాదులో సూపర్ స్టార్ కష్ణ నివాస గృహంలో మంగళవారం సూపర్ స్టార్ కృష్ణ పార్థివ దేహాన్ని మంగళగిరి కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ తాడిబోయిన మహేష్ యాదవ్, అసోసియేషన్ ప్రతినిధులు సూపర్ స్టార్ కృష్ణ పార్థివ దేహాన్ని సందర్శించి పులమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది సూపర్ స్టార్ కృష్ణకు మంగళగిరిలో స్వయంగా కుట్టించి ఆరు ఏడు జతలు బట్టలు ఇస్తామన్నారు. సూపర్ స్టార్ కృష్ణ అభిమానులు ఇచ్చిన బట్టలనే ధరించడం ఆయనకు అభిమానులపై ఉన్న ప్రేమాభిమానాలకు నిదర్శనమన్నారు.**ఎఎన్‌యు:** తెలుగు సినీ పరిశ్రమలో అత్యధిక చిత్రాలలో నటించిన నట శేఖర్ కృష్ణ కు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విసి పీ.రాజశేఖర్ కృష్ణ చిత్ర పటానిక పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రెక్టార్ పి వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ బి కరుణ, ప్రిన్సిపాల్‌లు ఈ .శ్రీనివాసరెడ్డి, పి. సిద్దయ్య, చల్లపల్లి స్వరూపరాణి, గంగాధర్, ఏ.ప్రమీలారాణి పాల్గొన్నారు.**మాచర్ల :** కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి, సూపర్ స్టార్ కృష్ణ తన హయాంలో సీని రంగ పరిశ్రమలో నూతన ఒరవడిని సృష్టించారని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉదయం సూపర్‌స్టార్ కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో షేక్ బాబు, ప్రతాప్‌బాబు, వంగపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. **ఫిరంగిపురం:** ప్రజానాట్యమండలి పొనుగుపాడు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రజానాట్యమండలి వ్యవస్థాపకుడు డాక్టర్ గరికపాటి రాజారావు దర్శకత్వంలో నాటకాలు ప్రదర్శించి, తధానంతరం సినిమా రంగంలో ప్రవేశించి ఉన్నత శిఖరాలను అధిరోహించి సూపర్ స్టార్ కృష్ణ మరణం సినీ పరిశ్రమకు తీరనిలోటని ప్రజానాట్యమండలి గ్రామ కమిటీ కార్యదర్శి కాకుమాను కృష్ణ చైతన్య శర్మ అన్నారు. హీరో కష్ణ గారి కి ప్రజానాట్యమండలి గ్రామ కమిటీ , డివైఎఫ్ఐ నాయకులు కృష్ణ చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఎం వలి, షేక్ ఖాజా మస్తాన్వలి, జి వెంకటేశ్వరరావు, మల్లికార్జునరావు, శివ బాబులు నివాళులర్పించారు.



ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలోని ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను రూరల్ ఎస్‌పి ఆరిఫ్ హఫీజ్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులు, రౌడీ షీటర్లు, వారికి కౌన్సిలింగ్, సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులు తక్కువగానే ఉన్నాయన్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని, అలాగే పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. తనిఖీల సమయంలో డిఎస్‌పి.కె.స్రవంతిరాయ్, సిఐ కె.చంద్రశేఖర్, ఎస్ఐ ఉమామహేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

సచివాలయాలను కమిషనర్ అకస్మక తనిఖీ

ప్రజాశక్తి-తెనాలి



సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న కమిషనర్

పట్టణంలోని వార్డు సచివాలయాలను మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. 21, 33, 34 వార్డుల్లోని సచివాలయాల్లో రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించారు. సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పోస్టర్లను తిలకించారు. స్పందన అర్జీల పరిష్కారం వంటి అంశాలను చర్చించారు. ప్రభుత్వం నిర్ధేశంచిన జాబ్ చార్టు ప్రకారం విధులు నిర్వహించాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. సందర్శకులతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సూపర్‌వైజర్లు, సిబ్బంది ఉన్నారు.

దస్తావేజులు పోయినవి

నా యొక్క స్థిరాస్తి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్ 879/1986 గల కాగితాలు తీసుకొని దగ్గరలో ఉన్న ఎమ్మార్వో కార్యాలయం వద్దకు ఫోటోస్తాట్ నిమ్మిత్తము వచ్చు చుండగా దారిలో ఎక్కడో జారీ పోయాయి. కాబట్టి అవి దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు ఇవ్వగలరు.

నా అడ్రస్...
షేక్ బుదే, తండ్రి మదర్ షరీఫ్,
డోర్ నెంబర్ 32-670, సుభాన్ నగర్,
చిలకలూరిపేట, పల్నాడు జిల్లా..522616.
సెల్ నెం. 9603564648

మహారాజశ్రీ నందిగామ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA NO.92/2021 IN OS NO. 16/21

Between
నెలకుర్తి హేమ సుందరరావు...పిటీషనర్/ వాది
మరియుజి
గొల్లపూడి రామతారకం...రెస్పాండెంట్/ ప్రతివాది
రెస్పాండెంట్/ ప్రతివాది:
గొల్లపూడి రామతారకం, భర్త అప్పారావు (లేటు) c/o కోసూరి సీతమ్మ, వెంకటేశ్వరరావు, R/o పునుగుపాడు గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో రెస్పాండెంట్/ ప్రతివాదికి కోర్టు నుంచి ఏన్నిమార్లు నోటిసుల కొరకు బేటాలు కట్టిననూ, రెస్పాండెంట్/ ప్రతివాది నోటిసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారి ఎదుట ది.21-11-2022వ తేదీన ఉదయం గం.10.30.ని.లకు మీరు కాని, మీ తరుపున న్యాయవాది కాని హాజరు కావలెనని, లేని యెడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మానించెదరని ఇందు మూలంగా తెలియజేయటమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది 21-11-2022

భండారు శుభాకరరావు,
నందిగామ **న్యాయవాది,**
15-11-2022. **నందిగామ, ఎన్టిఆర్ జిల్లా.**

IN THE COURT OF THE HON'BLE 1 st ADDL. DIST.JUDGE:: GUNTUR
I.A.No:386/2022 , I.A.No:387/2022 , I.A.No:388/2022 & I.A.No:389/2022, in I.A.No:818/2014 in O.S No: 442 / 2014

Between:
Bandi Babu Rao ...Petitioner/Plaintiff
And
Kalli Musala Reddy(Died) & Others
.... Respondents/Defendants

To.
R-3/D-3: Kalli Satyavathi,
W/o.Late Musala Reddy
R-4/D-4: Kalli Ashok Kumar Reddy,
S/o.Late Musala Reddy
R-5/D-5: Kalli Suneel Kumar Reddy,
S/o.Late Musala Reddy
All are R/o.H.No: 1-145/1,Khaja Village, Mangalagiri Mandal, Guntur District.

పై నెంబరు దావాలోని I.A.No:386/2022 , I.A.No:387/2022, I.A.No:388/2022 & I.A.No :389/2022 లలో 3నుండి5 రెస్పాండెంట్లు/ ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి అనేక సార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీకోర్టు వారు ది: 30-11-2022 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 30-11-2022

Ch.B.విజయ భాస్కర రెడ్డి,
M.పార్థ సారథి రెడ్డి,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్స్,
గుంటూరు.

మహారాజశ్రీ నందిగామ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S NO. 16/2021

Between:
నెలకుర్తి హేమ సుందరరావు ... వాది
మరియు
గొల్లపూడి రామతారకం ... ప్రతివాది
ప్రతివాది: గొల్లపూడి రామతారకం, భర్త అప్పారావు (లేటు) c/o కోసూరి సీతమ్మ, వెంకటేశ్వరరావు, R/o పునుగుపాడు గ్రామం, ఫిరంగిపురంల మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదికి కోర్టు నుంచి ఎన్నిమార్లు దావా సమన్ల కొరకు బేటాలు కట్టిననూ, దావా సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున ది.21-11-2022వతేదీన ఉదయం గం. 10.30 ని.లకు మీరు కాని, మీ తరుపున న్యాయవాది కాని హాజరుకావలెనని,లేని యెడల శ్రీకోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మానించెదరని ఇందు మూలంగా తెలియజేయటమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది: 21-11-2022

భండారు శుభాకరరావు,
నందిగామ **న్యాయవాది,**
15-11-2022. **నందిగామ, ఎన్టిఆర్ జిల్లా.**

IN THE COURT OF THE IIIRD ADDL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.No: 1824/2021

Between:
B.Vani ...Plaintiff
And
Bethala Lakshmaiah S/o Prasad,
R/o Balijepalli Village, Vemuru Mandal,
Guntur Dist, Pin 522412. ...Defendant

పై నెంబరు దావాలో యిందలి ప్రతివాది అయిన మీపై యిందలి వాదిగారు తన యొక్క ప్రాంసరీనోటు బాకీ వసూలు నిమిత్తం పై తెలిపిన కోర్టు యందు పై తెలిపిన O.S.No: 1824/2021 దావాను దాఖలు చేసియున్నారు. యిట్టి స్థితిలో మీకు ఎన్నిసార్లు కోర్టునుండి సమన్లు పంపించినను తీసుకొనక కావాలనే కాలయాపన చేయుచున్నారు. యిట్టిస్థితిలో పై నెంబరు దావా ది. 16-12-2022వ తేదినకు మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున మీరు ప్రత్యక్షముగా గాని లేక అడ్వకేట్ గారి ద్వారా గాని పై తెలిపిన కోర్టు యందు ఉదయం 10-30 గంటలకు హాజరు కాగలరు. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడును.

పై కోర్టువారి అనుమతితో
వాయిదా 16-12-2022
విజయవాడ
తేది.14-11-2022

ఇట్లు
J.V.Karthik Babu,
Advocate,
Krishnalanka,
Vijayawada.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
IANo. 4/2022 IN DISPUTE No. 34/2021

Between:-
M/S MARGADARSI CHIT FUND (P) LTD, NARASARAOPET BRANCH REP BY ITS FOREMAN/BRANCH MANAGER
...PETITIONER/DISPUTANT
AND
MR. P.HAREESH AND OTHERS
...RESPONDENTS/OPPONENTS
To
RESPONDENT/OPPONENT No.4
MRS KOTA AZITA, W/o K.POTHU RAJU,
R/o F.No.408, THIRD FLOOR,
YAGANTI PARK WOOD APARTMENTS,
GORANTLA, GUNTUR.

పై నెంబరు పిటీషన్ నందు నీవు 4th RESPONDENT అయి వున్నావు. పై పిటీషన్‌లో కోర్టునుండి నోటీసులు నీకు పంపియున్నను తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయుడం ఏమనగా పై పిటీషన్ లో నీకు ఏమైనా ఆక్షేపణలు యున్న యెడల తేది.19-11-2022న ఉదయం గం॥10:30ని॥లకు పై కోర్టువారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకోవలసినది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
G.V.SUBRAHMANYAM,
ADVOCATE FOR
PETITIONER/DISPUTANT



బిర్సాముండా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బిర్సాముండాకు నివాళి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్వాతంత్ర్య సమర యోధుడు, అడవిజాతి ప్రజల కోసం పోరాడిన బిర్సా ముండా జయంతి సందర్భంగా ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీనునాయక్ నివాళులర్పించారు. స్థాని నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ 25 ఏళ్ల వయస్సులోనే బిర్సాముండా వీరోచితంగా పోరాడారని, బ్రిటీష్ వారిని తరిమికొట్టేందుకు బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్‌లో తదితర ప్రాంతాల్లో సాగిన పోరాటాల్లో కీలకంగా వ్యవహరించారని చెప్పారు. అనంతరం వాంకుడావత్తు చిన్న నాయక్ ను సత్కరించారు. బి.చిన్న నాయక్, గోపి నాయక్ పాల్గొన్నారు.



పంపిణీ చేసిన మెటీరియల్‌తో విద్యార్థులు, ఉపాధ్యాయులు

విద్యార్థులకు ఉపాధ్యాయుని ప్రోత్సాహం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నేషనల్ మెయిన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష రాసే విద్యార్థులకు ఉపాధ్యాయుడు ప్రోత్సాహకంగా నిలిచారు. మండలంలోని నందిగామ జెడ్‌పి పాఠశాలలలో 15 విద్యార్థులు ఈ పరీక్షకు సిద్ధమవుతుండగా వీరికి రూ.6 వేలతో మేటీరియల్‌ను గణిత ఉపాధ్యాయులు ఓరుగంటి శ్రీకాంత్ సమకూర్చారు. వీటిని హెచ్‌ఎం టి.సోమనాథ్ ద్వారా మంగళవారం పంపిణీ చేశారు. ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో విద్యార్థులు రాణించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వ రావు, ఎన్.భాస్కరరావు, సుభాషిణి, పి.సునీత పాల్గొన్నారు.



క్షతగాత్రులైన కార్యకర్తలతో మాట్లాడుతున్న ఆంజనేయులు

కార్యకర్తలకు వైవి ఆంజనేయులు పరామర్శ

ప్రజాశక్తి - రాజుపాలెం

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన మండలంలోని రెడ్డిగూడేనికి చెందిన టిడిపి కార్యకర్తలు నల్లమోతుల శ్రీనివాసు, ఇరుగబోయిన హనుమంతురావును సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి ఆంజనేయులు మంగళవారం పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, తాము అండగా ఉంటామని చెప్పారు. ఆయనవెంట కరిముల్లా, అల్లభక్షు, పి.పెద్దిరాజు, డి.అప్పారావు, పఠాన్ వలి ఉన్నారు.

వ్యవసాయ కార్పొరేటీకరణ కుట్రలను తిప్పికొట్టాలి



ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఆలిండియా కిసాన్ సభ (ఎఐకెఎస్) 35వ వార్షికోత్సవం సందర్భంగా జెండాను పట్టణంలోని మాచర్ల బస్టాండ్ వద్ద ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కార్యదర్శి బి.నాగేశ్వరరావు ఆవిష్కరించారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో రైతులు కీలక పాత్ర పోషించారని చెప్పారు. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రధాని మోడీ కుట్రలనూ ఇప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో రైతు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను కేంద్రం ఇంకా అమలు చేయలేదని, వాటి అమలు కోసం ఉద్యమించాలని అన్నారు. వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు పెట్టే చర్యలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు డి.వెంకటేశ్వర్లు, జి.కోటేశ్వరరావు, నరసింహారావు, వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, జి.పూర్ణయ్య పాల్గొన్నారు.

కౌలురైతు సంఘం రాష్ట్ర మహాసభ ప్రచారం

ప్రజాశక్తి - రాజుపాలెం

చిలకలూరిపేటలో ఈనెల 21న నిర్వహించే కౌలురైతు సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి కోరారు. ఈ మేరకు కరపత్రాలతో మండలంలోని ఇనిమెట్లలో మంగళవారం ప్రచారం చేశారు. మహాసభ సందర్భంగా ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందని, అందరూ హాజరవ్వాలని కోరారు. ప్రచారంలో భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు సుభాని పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో వైసిపి అరాచకాలు : యరపతినేని

ప్రజాశక్తి-పిడుగురాళ్ల



మాట్లాడుతున్న యరపతినేని శ్రీనివాసరావు

గురజాల నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో వైసిపి నాయకులు అరాచకాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో బైపాస్‌ను పూర్తి చేసి చూపిస్తానని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఇంత వరకూ పూర్తి చేయకపోగా పట్టణంలో మాత్రం రోడ్డు విస్తరణ పేరుతో దుకాణాలను పగలకొడుతూ చిరు వ్యాపారుల పొట్ట కొడుతున్నారని విమర్శించారు. ఇప్పుడు నష్టపోతున్న దుకాణదార్లందరూ టిడిపి అధికారంలోకివచ్చాక తిరిగి దుకాణాలు నిర్మించుకోవచ్చుని, మున్సిపాల్టీ తరుపున నష్టపరిహారాన్నీ ఇస్తామని, ఇదంతా అధికారంలోకి వచ్చిన వారంలోనే చేస్తామని చెప్పారు. అనంతరం ముస్లిమ్ మైనార్టీల ఆత్మీయ సమావేశంలో యరపతినేని పాల్గొన్నారు. టిడిపి హయాంలో ముస్లిములకు అమలు చేసిన సంక్షేమ పథకాలను చెప్పారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏర్పాటు చేయగా మాచవరం మండలం పిన్నెల్లికి చెందిన షేక్ అబ్దుల్లాను అధ్యక్షుడిగా నియమించారు.

ఎస్పీని కలిసిన నూతన ఎస్ఐ

ప్రజాశక్తి - నరసరావుపేట : నరసరావుపేట టూటౌన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రహంతుల్లా మంగళవారం పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజలకు సత్వరం న్యాయం అందించి పోలీసు శాఖకు మంచిపేరు తేవాలని ఎస్పీ చెప్పారు.

అడవులు, అటవీ జంతువులకు హాని చేయొద్దు

ప్రజాశక్తి - విజయపురిసౌత్



బోట్‌ను పరిశీలిస్తున్న సెక్షన్ ఆఫీసర్

మానవుల మనుగడ కోసం అడవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కుసుమ కుమారి అన్నారు. విజయపురిసౌత్ రేంజ్ సెక్షన్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమె నాగార్జున సాగర్‌ను మంగళవారం సందర్శించారు. లాంచీ స్టేషన్ వద్ద మరమ్మతులకు గురైన ఫారెస్ట్ బోట్‌ను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అడవులను, అటవీ జంతువులను సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. ప్రజలు అటవీ సంరక్షణపై అవగాహన పెంచుకోవాలని కోరారు. అడవులు, అటవీ జంతువులకు హాని చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట పశువేముల బీట్ ఆఫీసర్ అబ్దుల్లా, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, సిబ్బంది గేమ్యా ఉన్నారు.

సూపర్‌స్టార్ కృష్ణకు కళాకారుల నివాళి

ప్రజాశక్తి - వినుకొండ : సూపర్ స్టార్ కృష్ణ మరణం తీరని లోటని వినుకొండ ప్రాంత కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులు అన్నారు. స్థానిక కళాకారుల సంఘం కార్యాలయంలో కృష్ణ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కె.మహేష్, సిహెచ్.గోవిందు, జి.ఆంజనేయులు, పి.చిన్నరోశయ్య, బి.సైదావలి పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రిలో వైద్యంపై నమ్మకం కలిగించాలి

వైద్యులకు ఎమ్మెల్యే సూచన - జిల్లా ఆస్పత్రిలో ఆర్థోపెడిక్ విభాగం ఆపరేషన్ గది ప్రారంభం



వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - నరసరావుపేట

మెరుగైన వైద్య సేవలను సమర్థవంతంగా అందించడం ద్వారా ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని జిల్లా ఆస్పత్రి వైద్యులు, సిబ్బందికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు. లింగంగుంట్ల పరిధిలోగల డాక్టర్ వైఎస్సార్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో అర్థోపెడిక్ విభాగ ఆపరేషన్ థియేటర్‌ను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. గత నెల 26న 200 పడకలతో డాక్టర్ వైఎస్సార్ జిల్లా ప్రభుత్వ వైద్యశాలను ప్రారంభించామని గుర్తు చేశారు. పల్నాడు రోడ్డులోని ఏరియా హాస్పిటల్‌ను నూతన హాస్పిటల్‌కు మార్చిన అనంతరం ఓపీ సంఖ్య వెయ్యికి పెరగడం సంతోషంగా ఉందని చెప్పారు. పలు విభాగాలకు వైద్యులు, సిబ్బంది నియామకం చేయాల్సి ఉందని, త్వరలోనే అది పూర్తవుతుందని అన్నారు. ఆర్థోపెడిక్ విభాగంలో ఆపరేషన్ చేసిన డాక్టర్లకు నేరుగా వారి ఖాతాలకు నగదు పడేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.

54 మందికి సిఎం సహాయనిధి చెక్కులు


అనారోగ్యంతో ఏ ఒక్కరూ మృతి చెందకూడదని, వైద్యం కోసం ఎవ్వరూ అప్పుల పాలు కాకూడదనే ఉద్దేశంతో 3 వేలకు పైగా వ్యాధులను ఆరోగ్యశ్రీలో ప్రభుత్వం చేర్చిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయినా ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధుల బారిన పడిన వారికి, ఆరోగ్యశ్రీ కార్డులు లేని వారిని సిఎం సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నట్లు చెప్పారు. స్థానిక గుంటూరు రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో 54 మందికి రూ.53.4 లక్షల సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందించారు. కేన్సర్ బారిన పడిన పేదలకు కార్పొరేట్ తరహా వైద్యం అందిస్తున్నామని, బోన్‌మ్యారో, ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు రూ.15 లక్షలు, చిన్న పిల్లల్లో వచ్చే కాక్లియర్ ఇన్‌ప్లాంటేషన్‌కు రూ.12 లక్షలు ఇస్తున్నామని చెప్పారు.



విజయ నర్సింగ్ హోంలో ఇకపై ఓపీ ఉచితం

ప్రజాశక్తి - నరసరావుపేట

తన తల్లి పేరుతో ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి అందిస్తున్న సేవలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి కోరారు. ఈ మేరకు స్థానిక విజయ నర్సింగ్ హోమ్‌లో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 37 ఏళ్ళుగా విజయ నర్సింగ్ హోమ్ ద్వారా పల్నాడు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని, ఇకపై ఇక్కడ ఓపీ ఉచితమని ప్రకటించారు. పదేళ్లుగా తన కుమారుడు డాక్టర్ సుధీర్ భార్గవ్‌రెడ్డి, ప్రియాంక జిబిఆర్ హాస్పిటల్ నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో వైద్య సేవల అందిస్తున్నారని, మంగళవారం తన పుట్టినరోజు సందర్భంగా తన తల్లి నారాయణమ్మ పేరుతో గజ్జల నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించామని వెల్లడించారు. ట్రస్టు ద్వారా పేదలకు విద్య వైద్య సహకారం అందిస్తామన్నారు.


గుంటూరులో


తాడేపల్లిలో


కుంచనపల్లిలో

బిజెపి విధానాలపై బిర్సా ముండా స్ఫూర్తితో పోరాటం

కేరళలో జరగనున్న ఎఐకెఎస్ జాతీయ మహాసభను జయప్రదం చేయాలని పలుచోట్ల పతాకావిష్కరణలు

ప్రజాశక్తి-గుంటూరు : బ్రిటీషు నిర్బంధ విధానంలో గిరిజనుల భూములు లాక్కోవటానికి ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బిర్సా ముండా స్ఫూర్తితో పోరాడాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమర యోధుడు, గిరిజన నాయకుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా స్థానిక బ్రాడీపేటలోని రైతు సంఘం కార్యాలయం వద్ద ఎఐకెఎస్ జెండాను రైతు నాయకుడు జొన్నలగడ్డ రామారావు ఆవిష్కరించారు. కంచుమాటి అజయ్‌కుమార్ మాట్లాడుతూ గిరిజన భూములను అక్రమంగా స్వాధీనం చేసుకున్న బ్రిటీషు పాలకులకు వ్యతిరేకంగా 25 ఏళ్ల వయస్సులోనే గెరిల్లా పోరాటం సాగించి, గిరిజనులకు భూములు దక్కేలా బిర్సా ముండా కృషి చేశాడన్నారు. 1899లోనే 7వేల మందితో సభ జరిపి, గెరిల్లా సైన్యాన్ని ఏర్పాటు చేసి, సంచలనం సృష్టించాడన్నారు. 1900 సంవత్సరంలో బిర్సా నిద్రిస్తున్న సమయంలో పట్టుకొని జైల్లో బంధించటం వల్ల మృతి చెందాడన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం ఉపాధ్యక్షులు పాశం రామారావు, వివిధ రైతు సంఘాల నాయకులు పచ్చల శివాజీ, వి.నరసింహారావు, కాల్వ శ్రీధర్‌రావు, ప్రొఫెసర్ యన్.వేణుగోపాలరావు, వై.నేతాజీ, ఈమని అప్పారావు, బైరగాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి: రైతు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, దేశంలో 70శాతం మంది ఆధారపడిన వ్యవసాయాన్ని కాపాడుకుందామని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు పిలుపునిచ్చారు. అఖిలభారత కిసాన్‌సభ (ఎఐకెఎస్) 35వ జాతీయ మహాసభలు డిసెంబరు 13 నుండి 16 వరకు కేరళలో జరుగుతున్న సందర్భంగా మరియు జార్ఖండ్ రాష్ట్ర గిరిజన రైతాంగ సాయుధ పోరాటయోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా మూండా జయంతిని పురస్కరించు కొని తాడేపల్లిలోని నెహ్రూ బొమ్మ సెంటర్‌లో రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. పెనుమాకలో ఎస్‌కె. పీరుసాహెబ్, ఉండవల్లిలో గుంటక బోసురెడ్డి జెండాలు ఆవిష్కరించారు. ఈ నెల 19, 20 తేదీల్లో అఖిల భారత కిసాన్‌సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు గుంటూరులో జరుగుతున్నాయని చెప్పారు. 19వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గుంటూరు వెంకటేశ్వర విజ్ఞానమందిరంలో జరిగే వ్యవసాయరంగ సంక్షోభం- మద్దతు ధరల చట్టం- ప్రభుత్వ విధానాలపై సెమినార్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో రైతులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎం.శ్రీనివాసరెడ్డి, డివి.భాస్కర రెడ్డి, డి.బుల్లికోటిరెడ్డి, టి.బక్కిరెడ్డి, డి. సాంబశివరావు, కె.ఈశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్:** కేరళ రాష్ట్రంలో డిసెంబర్ 13 నుండి 16 వరకు జరుగు ఎఐకెఎస్ జాతీయ మహాసభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు అన్నారు. ఏఐకేఎస్ మహాసభల జయప్రదానికై, ప్రచారంలో భాగంగా మంగళవారం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లిలో ఏఐకేఎస్ జెండాను రైతు సంఘం గ్రామ అధ్యక్షులు అమ్మిశెట్టి రంగారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు నాయకులు అమ్మిశెట్టి రామారావు, అమ్మిశెట్టి సుధాకర్, కాజా పెద్ద వెంకటేశ్వరరావు, కాజా కాశీ రాంబాబు, భూపతి పోతురాజు, చుక్క బ్రహ్మదేవుడు, కొండ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలి

హైకోర్టు హౌస్‌కీపింగ్ కార్మికుల సమావేశంలో నాయకుల డిమాండ్

ప్రజాశక్తి- తుళ్లూరు : హైకోర్టులో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికులను అవుట్సోర్సింగ్ కార్పొరేషన్ లో చేర్చాలని, పని భద్రత కల్పించాలని కనీస వేతనాలు ఇవ్వాలని, వేధింపులు ఆపాలని సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ డిమాండ్ చేసింది. హైకోర్టులో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికులకు నెలకు కేవలం రూ 10 వేలు జీతం మాత్రమే ఇస్తున్నారని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు ఎం రవి, ఎం భాగ్యరాజు అన్నారు. మంగళవారం జరిగిన హైకోర్టు హౌస్ కీపింగ్ కార్మికుల విస్తృత సమావేశంలో వారు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో, పెరుగుతున్న ధరలతో కార్మికులు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. హైకోర్టు హౌస్ కీపింగ్ కార్మికులను అవుట్సోర్సింగ్ కార్పొరేషన్ లోకి తీసుకొని జీతం రూ15 వేలు, మెడికల్ అలవెన్స్ రూ 6వేలు కలిపి రూ . 21 వేలు ఇవ్వాలని కోరారు. కార్మికులకు పని భద్రత లేకుండా పోయిందని చీటికిమాటికి సూపర్ వైజర్లు బెదిరింపులకు దిగుతున్నారని అన్నారు. అరకొర జీతాలతో కష్టపడి పనిచేస్తున్న కార్మికులను బెదిరింపులకు గురి చేస్తే యూనియన్‌గా చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు. కార్మికులకు అండగా సిఐటియు నిలుస్తుందని వారు తెలిపారు. హైకోర్టులో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికుల పని భద్రత కోసం జీతాల పెంపుదల కోసం ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌లోకి తీసుకునే వరకు దశలవారీగా ఆందోళనలు చేపడుతామని వారు తెలిపారు.

రాజధాని పారిశుధ్య కార్మికులకు సంఘీభావం

ప్రజాశక్తి - తాడేపల్లి : గత కొన్ని నెలలుగా తమకు రావలసిన పెండింగ్ జీతాలు చెల్లించాలని రాజధాని పారిశుధ్య కార్మికులుచేస్తున్న పోరాటానికి తాడేపల్లిలోని మున్సిపల్ కార్మికులు మంగళవారం మచ్చర పాయింట్ల వద్ద తమ సంఘీభావం తెలిపారు. వెంటనే రాజధాని పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్‌చేశారు. నులకపేట, మున్సిపల్ కార్యాలయం, నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు బూరగ వెంకటేశ్వర్లు మాట్లాడారు.


మాట్లాడుతున్న ఎం రవి



సంఘీభావం తెలుపుతున్న తాడేపల్లి పారిశుధ్య కార్మికులు


చుట్టుగుంట వద్ద అప్పిరెడ్డి, గిరిధర్‌తో మాట్లాడుతున్న కమిషనర్

చుట్టుగుంట జంక్షన్ అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరులోకి ప్రవేశించే ప్రధాన మార్గాలలో ఒకటైన చుట్టగుంట జంక్షన్‌ను రాష్ట్ర స్థాయిలో ఖ్యాతి గడించేలా అభివృద్ధి చేయటానికి చర్యలు తీసుకుంటు న్నామని, అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. మంగళవారం కమిషనర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, కార్పోరేటర్లతో కలిసి చుట్టగుంట వాకింగ్ ట్రాక్, జంక్షన్‌లను పరిశీలించి, చేపట్టాల్సిన అభివద్ధి పనుల పై చర్చించారు. నగర ప్రతిష్ట ఇనుమడించేలా జంక్షన్, వాకింగ్ ట్రాక్‌ను సుందర ఆకతిలో అభివద్ధికి ప్రతిపాదనలు, డిజైన్లు సిద్ధం చేస్తున్నామన్నారు. త్వరలో ప్రజాప్రతినిధులతో చర్చించి బెస్ట్ మోడల్‌ని ఎంపిక చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. పర్యటనలో జిఎంసి ఎస్‌ఈ భాస్కర్, సిటి ప్లానర్ మూర్తి, కార్పోరేటర్లు అడకా పద్మావతి, అచ్చాల వెంకట రెడ్డి, కంద్రగుంట గురవయ్య, పడాల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్లాన్ ప్రకారమే భవనాలు నిర్మించాలి..

బహుళ అంతస్తు భవనాలు నగరపాలక సంస్థ నుండి అనుమతి పొందిన నిర్దేశిత ప్లాన్ ప్రకారమే నిర్మాణం చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ నిలుపుదల చేస్తామని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ చంద్రమౌళి నగర్‌లో ఎన్‌ఓసికి దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. సెట్ బ్యాక్ పోర్షన్, రోడ్ వైడినింగ్ పోర్షన్‌లో ఎలాంటి నిర్మాణం చేసినా, నిర్ణీత ఎత్తు మించినా కూడా ఆక్యుపెన్సీ నిలుపుదల చేస్తామన్నారు. పర్యటనలో సిటి ప్లానర్ మూర్తి, ఏ.సి.పి. బాబురావు, టి.పి.ఎస్.లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.


వాకర్స్‌తో మాట్లాడుతున్న డాక్టర్ ఉమాశంకర్

మధుమేహ బాధితులకు అత్యుత్తమ సేవలు

తులసీ హాస్పిటల్ డాక్టర్ ఉమాశంకర్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా తులసీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గుజ్జనగుండ్ల వాకింగ్ ట్రాక్‌లో వాకర్స్‌కు మధుహేంపై అవాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ ఉమాశంకర్ మాట్లాడుతూ మధుమేహ వ్యాధి గ్రస్తులు ప్రధానంగా ఆహార నియమాలు, క్రమం తప్పకుండా వ్యాయామం, షుగర్ చెక్ చేయించుకుంటూ, ప్రతి మూడు నెలకోసారి హెచ్‌బిఎ1సి చేయించుకోవాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మధుమేహ వ్యాధిగ్రస్తులకు అత్యుత్తమ సేవలు అందించటానికి సూట్స్‌కేర్ నెట్‌వర్క్ ఇంటెన్సివ్ డయాబెటిక్ కేర్ అనే కార్యక్రమాన్ని ప్రారంబించిందన్నారు. దీనిలో ఇంటి దగ్గరకి వచ్చి రక్త నమూనాలు తీసుకోవటం, ప్రతి నెలా క్రమం తప్పకుండా రక్త, యూరిన్ పరీక్షలు నిర్వహించటం, ఫ్రీ డైటీషియన్ కౌన్సెలింగ్ ద్వారా సమయం, డబ్బు ఆదా చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించటం జరుగుతుందన్నారు. అనంతరం వందమందిక పైగా ఉచిత రక్త పరీక్షలు, ఓపి సేవలు అందించారు. కార్యక్రమంలో వాకింగ్ ట్రాక్ అధ్యక్షులు మల్లేశ్వర్‌రెడ్డి, ట్రెజరర్ శివశంకర్, చల్లా అంజిరెడ్డి, భానుప్రకాష్, తులసీ జనరల్ మేనేజర్ మహబూబ్ భాషా, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి


- నగర కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు : టెండర్ పొందిన అభివద్ధి పనులు వేగంగా జరగాలని, పనుల పురోగతిపై ప్రతి రోజూ ఏఈల వారీగా నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి అధికారుల్ని ఆదేశించారు. మంగళవారం కమిషనర్ తన చాంబర్‌లో నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, నాడు-నేడు తదితర అంశాలపై ఇంజినీరింగ్, విద్యుత్, హౌసింగ్, ఆర్అండ్‌బి అధికారులతో సమీక్షించారు. టెండర్ పొందినా పనులు ప్రారంబించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఈని ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు ప్రతిపాదించిన పనులు అధిక ప్రాధాన్యతతో చేపట్టాలని, పనుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. వార్డు సచివాలయం వారీగా ఎమినిటి కార్యదర్శుల ద్వారా వీధి దీపాల వివరాలు తీసుకొని, ఎక్కడైనా స్తంభాలు ఉండి, లైట్లు లేకపోతే వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, ఎస్‌ఈ భాస్కర్, ఈఈలు కొండారెడ్డి, సుందరరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

21న ఇబిసి రిజర్వేషన్‌పై కలెక్టరేట్ల వద్ద నిరసనలు

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు

ప్రజాశక్తి-గుంటూరు : ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇబిసి పేరుతో 10శాతం రిజర్వేషన్‌ను వ్యతిరేకిస్తూ ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. దీనిపై న్యాయపరంగానూ పోరాడతామని, సుప్రీంలో పిటిషన్ దాఖలు చేస్తామన్నారు. మంగళవారం స్థానిక చుట్టుగుంట వద్ద సంఘ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఇతర బిసి నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ ఇబిసి రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని, అశాస్త్రీయమన్నారు. ఉన్నత కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారి అభివృద్ధికి ఆర్థిక భరోసా కల్పించే చర్యలు చేపట్టాలని సూచించారు. కానీ సామాజిక వెనుకబాటుకు గురైన వారికి ఇచ్చే రిజర్వేషన్లు వర్తింప చేయటం సరికాదన్నారు. ఇది అంతిమంగా వెనుకబడిన, అణగారిన వర్గాలకు అన్యాయం చేసినట్లు అవుతుందన్నారు. దేశంలో 55 శాతంగా ఉన్న ఓబిసిలకు 27 శాతమే రిజర్వేషన్ ఉందని, ఇప్పుడు ఇబిసి రిజర్వేషన్ వల్ల 24.3 శాతానికి తగ్గిపోతుందని, ఇతర సామాజిక తరగతులకూ రిజర్వేషన్లు కుదించబడతాయన్నారు. మోడీ బిసి వ్యతిరేకి అని, మోడీ అధికారంలోకి వచ్చాక బిసిలకే చేసిందేమీ లేదన్నారు. బిజెపిని, ఆపార్టీకి మద్దతు ఇచ్చే వారిని తరిమి కొట్టాలని పిలుపుచ్చారు. సమావేశంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తన్నీరు ఆంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.నాగమల్లేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోలా అశోక్, ఉపాధ్యక్షులు ఈశ్వరరావు, గౌరవాధ్యక్షులు కన్న మాస్టారు, నిమ్మల శేషయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కేసన శంకరరావు

వర్సిటీ బ్యాడ్మింటన్ జట్టుకు ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థిని నసీమ



ప్రజాశక్తి - నరసరావుపేట

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విశ్వవిద్యాలయ మహిళల బ్యాడ్మింటన్ జట్టుకు ఎస్ఎస్ఎన్ కళాశాల బీకాం మొదటి సంవత్సరం విద్యార్థిని, నరసరావుపేటకు చెందిన పఠాన్ నసీమా ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సోము మల్లయ్య మంగళవారం తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ ఆధ్వర్యంలో ఈనెల 14న నిర్వహించిన టోర్నీ, ఎంపికల్లో నసీమా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చినట్లు తెలిపారు. వర్సిటీ జట్టుకు ఎంపికైన నసీమా సౌత్‌జోన్ టోర్నీలోనూ రాణించాలని కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్త, వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ వై.మధుసూదన్‌రావు ఆకాంక్షించారు.



ఫిర్యాదుదార్లతో మర్యాదగా మెలగండి : డీఎస్పీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందిని సత్తెనపల్లి డీఎస్పీ ఆర్.విజయభాస్కర్‌రెడ్డి ఆదేశించారు. సత్తెనపల్లి రూరల్ పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం తనిఖీ చేసిన ఆయన రికార్డులను పరిశీలించారు. కేసుల పురోగతిపై ఎస్ఐ ఎ.బాలకృష్ణతో మాట్లాడారు. నేరాలు అదుపు చేసేందుకు గస్తీని ముమ్మరం చేయాలన్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదార్లతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలుంటాయని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. సత్తెనపల్లి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల్లో రూరల్ సిఐ రామిశెట్టి ఉమేష్ పాల్గొన్నారు.

వికలాంగులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - చిలకలూరిపేట : స్థానిక 11 వార్డు మానుకొండవారిపాలెంలోని వైఎస్ఆర్ కళా వేదిక వద్ద జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఆర్థిక సాయం అందించారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా మాట్లాడుతూ వికలాంగులకు సాయం చేయడంలో తాము నిత్యం ముందుంటామన్నారు. మాజీ సర్పంచ్ కల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ సంపాదించిన దాంట్లో కొంత భాగం వితరణ ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరికి రూ.2 వేలు చొప్పున 35 మందికి నగదు అందించారు. కార్యక్రమంలో ఎం.అక్కిరెడ్డి, రత్నారెడ్డి, వీరనాగిరెడ్డి, కె.అంజిరెడ్డి, బి.వెంకటరెడ్డి, ఎంవి రత్నారెడ్డి, జి.శ్రీనివాసరెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ జె.సుబ్బారావు, బివి రెడ్డి, కరిముల్లా పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - నరసరావుపేట : ఎస్ఎస్ 2 లో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పట్టణంలోని పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపేస్తామని డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ వై.ఏడుకొండలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని కోటప్పకొండ రోడ్, వెంగళరెడ్డి నగర్, వెంకటరెడ్డి నగర్, ఇస్లాంపేట, బాబాపేట, ఎస్.ఆర్.కె.టి కాలనీ, ఎల్.టి నగర్, శ్రీనివాస కాలనీ, బస్‌స్టాండ్ రోడ్, ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.



నటశేఖరునికి ఘన నివాళి

ప్రజాశక్తి - నరసరావుపేట

సినీ పరిశ్రమలో నూతన వరవడికి నాంది పలికిన మహోన్నత వ్యక్తి సూపర్ స్టార్ కృష్ణ అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో కృష్ణ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ వంటి మహానటులతో నటనలో పోటీపడి సినీ పరిశ్రమలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారని, నిర్మాతగా దర్శకుడుగా తనదైన శైలిలో సినీ రంగంలో రాణించారని చెప్పారు. ఆయన నటించిన అల్లూరి సీతారామరాజు చిత్రం తెలుగు చలనచిత్ర పరిశ్రమకు మైలురాయని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా టిడిపి కార్యాలయంలో చిత్రపటానికి ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు పూలమాలేసి నివాళుర్పించారు. మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి తనకు కృష్ణతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తనకు మంచి సన్నిహితుడని చెప్పారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

సూపర్ స్టార్ కృష్ణ మృతిపై మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు సంతాపం తెలిపారు. ఈ మేరకు మంగళవారం తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా, నిర్మాణ సంస్థ అధినేతగా, తెలుగు సినిమా రంగానికి కృష్ణ ఐదు దశాబ్దాల పాటు ఎనలేని సేవలు అందించారని చెప్పారు. కృష్ణ కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - మాచర్ల

పోటీల ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభ వెలుగులోకి వస్తుందని మండల విద్యాశాఖాధికారి వి.నాగయ్య అన్నారు. మాచర్ల, దుర్గి, వెల్దుర్తి, రెంటచింతల మండలాల పరిధిలోని 32 పాఠశాలలో రోటరి క్లబ్ ఆధ్వర్యంలో వారంరోజులుగా యువజనోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా 3 వేల మంది విద్యార్థులు చెస్, క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్, షాట్‌పుట్, లాంగ్‌జంపు, రన్నింగ్, హై జంప్ తదితర పోటీలలో పాల్గొన్నారు. వీరిలో 350 మంది విజేతలను ఎంపిక చేసి రోటరి క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఇఒలు వి.నాగయ్య, ఎ.సురేష్ హాజరయ్యారు. ఎస్.కె.బి.ఆర్ ప్రభుత్వ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకుమారి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు దాతల ప్రోత్సాహం అవసరమన్నారు. కార్యక్రమాలకు ఆర్థిక సహయం అందించిన రోటోరియన్లు డాక్టరు మురహరిరావు, కల్పనాదేవి, కె.నాగేశ్వరరావును అభినందించారు. రోటరి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆడిటర్ మస్తాన్‌వలి, సత్యప్రసాదు, కోశాధికారి నాగార్జునరెడ్డి, డాక్టరు కె.రామకోటయ్య, కె.శంకరరావు, పి.రామారావు, ఎం.నాగేశ్వరరావు, టి.శ్రీనివాస్, డెకరేషన్ కోటేశ్వరరావు, జెవికెఎస్ ప్రసాదు పాల్గొన్నారు.



వైసిపి లీగల్‌సెల్ నియామకం

ప్రజాశక్తి - వినుకొండ

వైసిపి వినుకొండ నియోజకవర్గం లీగల్ సెల్‌ను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మంగళవారం నియమించారు. అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది గరికపాటి సురేష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా గంధం హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా దుగ్గపోగు విజయ్, సంయుక్త కార్యదర్శిగా నెక్కంటి నాగరాజు, కోశాధికారిగా సాంబశివ నాయక్, అధికార ప్రతినిధిగా నేలపట్ల అశోక్‌బాబు, కార్యనిర్వహణ కార్యదర్శిగా నీలం శేఖర్‌బాబు, సభ్యులుగా రెడ్డి నాగపద్మ, భవనం కాలేశ్వరరెడ్డి, వై.చిరంజీవి, ఎ.మల్లికార్జున్‌రెడ్డి నియమితులయ్యారు. అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో న్యాయపర సమస్యలను అధిగమించేలా సేవలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. కమిటీకి న్యాయవాదులు సిహెచ్.వీరాంజనేయులు, ఎం.ఎలీషాబాబు, జె.తిరుపతిరావు, కె.హనుమంతరావు శుభాకాంక్షలు తెలిపారు.

పాస్‌పుస్తకాల జారీలో రూ.100 కోట్ల కుంభకోణం

భారీ అక్రమార్జనకు పాల్పడుతున్న ఎమ్మెల్యే బొల్లా : జివి ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ : పేదల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని టిడిపి పల్నాడు అధ్యక్షులు జివి ఆంజనేయులు విమర్శించారు. నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండల కేంద్రంలో 'బాదుడే బాదుడు' కార్యక్రమాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షులు జె.గోవింద నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. దీనికి హాజరైన జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ పంచాయతీలకు ప్రతిఏటా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లించిందని, గ్రామాల్లో అభివృద్ధిని విస్మరించిందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అనధికారిక పనులు, భూ కబ్జాలు, పొలిటికల్ రియల్ ఎస్టేట్ చేస్తూ వందల కోట్ల అక్రమార్జనకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూముల ఆన్‌లైన్ పాస్ పుస్తకాలు మంజూరులో ఎమ్మెల్యేతో అధికారులు కుమ్మక్కై ఎకరానికి రూ.10 వేల నుండి రూ.లక్ష వరకు వసూలు చేయడం ద్వారా రూ.100 కోట్లకు పైగానే కుంభకోణానికి పాల్పడ్డారన్నారు. సహజ వనరులను కొల్లగొట్టడంతో రాష్ట్రంలోనే వినుకొండ నియోజకవర్గం ప్రథమ స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు పి.నాగేశ్వరరావు, డి.కోటేశ్వరరావు, టి.వెంకటేశ్వర్లు, పి.వెంకటనారాయణ, వి.హనుమాన్ నాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి : జూపూడిలో నిర్వహించిన 'బాదుడే బాదుడు'లో భాగంగా కొవ్వొత్తులు, విసనకర్రలు, అగ్గిపెట్టెలు, లాంతర్లతో ప్రదర్శన చేశారు. నాయకులు ఎం.విష్ణువర్ధన్, కె.వసంతరావు, బి.వెంకటేశ్వరరావు, జమీర్, షేక్ బాబు, సాయిబాబు, వి.నరేష్ పాల్గొన్నారు.



ఎఐకెఎస్ జెండావిష్కరణ

ప్రజాశక్తి - ముప్పాళ్ల

కేరళలో 13వ తేదీ నుండి నిర్వహించే అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ మహాసభల సందర్భంగా, విప్లవ వీరుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా మండల కేంద్రమైన ముప్పాళ్లతోపాటు నార్నెపాడులో జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ మాట్లాడుతూ నల్లచట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో చేసిన పోరాటం స్ఫూర్తి తో రైతులు ఉద్యమించాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరల చట్టం తేవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టి.అమర లింగేశ్వరరావు, బి.అంజిరెడ్డి, జి.జాలయ్య, ఐ.సత్యనారాయణరెడ్డి, ఎన్.సాంబశివరావు, ఐ.వెంకటరెడ్డి, నాగమల్లేశ్వరరావు, టి.మస్తాన్‌రావు, కె.ప్రభాకర్ పాల్గొన్నారు.

తిరుమల ఇంజినీరింగ్ కాలేజీలో బిర్సాముండా జయంతి

ప్రజాశక్తి - నరసరావుపేట

ఆదివాసి యువతను చైతన్య పరుస్తూ 1897 నుండే బ్రిటిష్ వాళ్లకు నిద్రలేకుండా చేసి స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్య భూమికి పోషించిన బిర్సా ముండా జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ అన్నారు. కాలేజీలో మంగళవారం నిర్వహించిన బిర్సాముండా జయంతి సభలో ఆయన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆదివాసీలు అందరూ చదువుకోవాలని చైతన్యవంతులు కావాలని మొట్టమొదటిసారిగా ఉద్యమం సాగించిన వ్యక్తి బిర్సా అని చెప్పారు. ఈ సందర్భంగా 300 మంది మొదటి సంవత్సరం విద్యార్థులకు బిర్సా జీవిత చరిత్ర జీవిత విశేషాలపై చర్చా వేదిక నిర్వహించి బహుమతులు అందించారు. కళాశాల కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పథకాల్లో వివక్ష.. భారాల్లో సమానత్వం : టిడిపి



ప్రజాశక్తి - మాచర్ల

పన్నుల భారంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను మాత్రం టిడిపి అభిమానులకు దక్కకుండా చేస్తున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మాట తప్పం.. మడమ తిప్పం.. అని ప్రతిపక్షంలో ఉండగా చెప్పిన వారు ఇప్పుడు సంక్షేమ పథకాలను అమలు చేయటం చేతకాక కోతలు విధిస్తున్నారని, ఈ క్రమంలో టిడిపికి చెందిన వారినే లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. అమ్మఒడి పథకం మినహా మిగతా పథకాలన్నీ టిడిపి హయాంలోనూ ఉన్నాయని చెప్పారు. అయితే ఆ పథకాల పేరుతో అన్ని రకాల పన్నులు, ఛార్జీలు పెంచుతున్నారని, ఇసుక, మద్యం పేరుతో దోచుకుంటున్నారని, రహదారులు అధ్వానంగా ఉన్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. పేకాట, మద్యం, గంజాయి, గుట్కాలకు నియోజకవర్గంలో అడ్డే లేకుండా పోయిందని, బియ్యం, గ్రానైట్ మాఫియా యథేచ్ఛగా సాగుతోందని, భూ ఆక్రమణలపై జనం భయపడుతున్నారని అన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై అధికారులు స్పందించకుంటే ఉద్యమిస్తామన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు జానకి రామయ్య, పి.పుల్లయ్య, వెంకటామిరెడ్డి, బి.కృష్ణ, చిరంజీవిరెడ్డి, నాగూర్ బాషా పాల్గొన్నారు.

డిసెంబర్ నాటికి జగనన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

ప్రజాశక్తి- మేడికొండూరు

జగనన్న ఇళ్ళ నిర్మాణ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని పేరేచర్లలోని జగనన్న లే అవుట్‌లో ఇళ్ళ నిర్మాణాల పురోగతిని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ చేకూరి కీర్తి , తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, గృహ నిర్మాణ శాఖాధికారులతో కలసి పరిశీలించారు. గుంటూరు అర్బన్, రూరల్ లే అవుట్‌లో ఎన్ని ఇళ్లు నిర్మాణాలు మంజూరు అయింది, నిర్మాణంలో ఉన్న ఇళ్ళ సంఖ్య వాటిలో తక్కువ బేస్మెంట్ లెవల్, రూఫ్ లెవల్, ఆర్ సి, పూర్తి అయినవాటి తదితర వివరాలను హౌసింగ్ పిడి సాయినాథ్ కుమార్ జిల్లా కలెక్టం కు తెలిపారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేరేచర్ల లే అవుట్ జిల్లాలోనే అతి పెద్ద లే అవుట్ అని షుమారు 12 వేల మంది లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. రానున్న కాలంలో ఈ ప్రాంతం మినీ మున్సిపాలిటిగా అబివృద్ధి చెందే అవకాశం ఉన్నందున లబ్దిదారులు తమ ఇళ్ళ నిర్మాణం వేగవంతంగా చేసుకోవాలన్నారు. మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, లబ్దిదారులు త్వరగా ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి, డిసెంబర్ నాటికి గృహ ప్రవేశాలు చేసేలా చూడాలన్నారు. లే అవుట్ కు వచ్చే ప్రధాన రహదారి, ఇతర ముఖ్యమైన రహదార్లు మరమత్తులు చేపట్టాలని హౌసింగ్ ఈఈని ఆదేశించారు. ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ పేరేచర్ల జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వర్షాకాలంలో ఆగిపోయిన పనుల్లో పురోగతి కనిపించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, హౌసింగ్ పి.డి. వి.ఎస్.సాయినాద్ కుమార్, ఈ.ఈ. శంకరరావు, నగరపాలక సంస్థ ఎస్.ఈ. భాస్కర్, ఈ.ఈ. సుందర్రామిరెడ్డి, డి.ఈ.ఈ. రమేష్ బాబు, హౌసింగ్ ఏ.ఈ లు, మేడికొండూరు తాసిల్దార్ జి కరుణ కుమార్ , ఈఓపిఆర్డి పి రవికుమార్. సచివాలయ కార్యదర్శులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

కెజిబివిలో వంట సరుకులు తరలింపుపై విచారణ

ప్రజాశక్తి-ఈపూరు

స్థానిక కెజిబివి పాఠశాలలోని వంట సరుకులు తరలింపుపై మంగళవారం అధికారులు విచారణ చేపట్టారు.

పాఠశాలలో పనిచేసే సిబ్బంది వంట సరుకులను బయటకి తరలించిన సంఘటన ఆడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ఎంఈఓ కెపి బాబురెడ్డి గత వారం రోజుల క్రితం ప్రాథమిక విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. అయితే పాఠశాలలో పనిచేసే బోధన,బోధనేతర సిబ్బంది నుండి జరిగిన సంఘటనపై వ్యక్తిగత అభిప్రాయాలను లిఖితపూర్వకంగా తీసుకోవాలని ఉన్నతాధికారులు సూచించడంతో మంగళవారం పాఠశాలను సందర్శించి సిబ్బంది నుండి వివరాలను తీసుకున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని ఎంఈఓ తెలిపారు.



గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి - తాడేపల్లి :గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం తాడేపల్లి శాఖా గ్రంథాలయంలో ముందుగా చరిత్రకు సంబంధించిన వివిధ పుస్తకాల ప్రదర్శన నిర్వహించారు. వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు జూనియర్స్, సీనియర్స్ విభాగంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్.రమేష్‌బాబు, శ్రీవాణి, రాధిక, గ్రంథాలయ అధికారి ఎస్‌కె.నాగూర్‌బాషా పాల్గొన్నారు.



కళాకారుడు కోటయ్యను సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

ఎన్‌టిఆర్ భీష్మ చిత్రానికి విశేష ఆదరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎన్‌టిఆర్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రదర్శిస్తున్న చిత్రాలకు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. మంగళ వారం స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో నిర్వహిస్తున్న ఎన్‌టిఆర్ శతాబ్ది ఉత్సవాల్లో మంగళవారం భీష్మ చిత్రాన్ని ప్రదర్శించారు. చిత్రాన్ని తిలకించేందుకు ప్రేక్షకులు విశేషంగా తరలివచ్చారు. అలాగే కళాకారుల సత్కారాల పండుగలో భాగంగా పట్టణానికి చెందిన సీనియర్ కళాకారుడు దివి కోటయ్యను టిడిపి నాయకులు ఎన్.వెంకట్రావ్, కె.రామకృష్ణ, సైకం పార్ధసారధి, బాజి, షేక్ జిలాని, షేక్ అహ్మద్ సత్కరించారు.పి.పోతురాజు, ఈ.పూర్ణచంద్, డి.భవాని, రాఘవరావు,ప్రసాద్, జి,శ్రీనివాసరావు, లక్ష్మినారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల ప్రభావంపై వ్యాస రచన పోటీలు



వ్యాసరచన పోటల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి - తాడేపల్లి

యువతపై మత్తు పదార్థాల ప్రభావంలో వ్యాస రచన పోటీలను స్థానిక పట్టణంలోని నెహ్రూ బొమ్మ సెంటర్, నులకపేటల్లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం జరిగాయి. నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో, బాలల హక్కుల వారోత్సవాల్లో బాలభవన్ జోనల్ కో-ఆర్డినేటర్ జి.రమేష్ పాల్గొని మాట్లాడుతూ గుంటూరు,కృష్ణాజిల్లాల్లో 50 ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఈ నెల 20వ తేదీవరకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.బాలల సంరక్షణకు ఐక్యరాజ్యసమితి 1989లో చట్టబద్ధమైన అంతర్జాతీయ ఒప్పందం చేసిందని అన్నారు. బాలలకు పౌర, సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ హక్కుల వంటి మానవహక్కులను అందులో పొందుపరిచారని తెలిపారు. యువత మత్తుపదార్థాలకు లోనుకాకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నులకపేట జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు జి.సుబ్బారావు, తాడేపల్లి జిల్లా పరిషత్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వివిహెచ్.ప్రసాద్, ఉపాధ్యాయులు అర్జునరావు, కె.ప్రసన్నలక్ష్మి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనజాగృతి యాత్రలో సమస్యల వెల్లువ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు టిడిపి చేపట్టిన జనజాగృతి యాత్రలో ప్రజలు సమస్యలు ఏకరువు పెడుతున్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో టిడిపి బృందం మంగళవారం మల్లిపాడులో పర్యటించింది. గ్రామంలో ఇంటింటికీ వెళ్ళిన ఆలపాటికి ప్రజలు సమస్యలు విన్నవించారు. విద్యుత్ చార్జీలు భారంగా మారాయని, పింఛన్ నిలిపివేశారని పలువురు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రచారార్భాటాలకే పరిమితమయ్యాయన్నారు. పింఛన్ల పంపిణీలో ఆంక్షలు



మహిళతో మాట్లాడుతున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

పెట్టి కోత పెడుతున్నారన్నారు. ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపుతోందన్నారు. వైసిపి పాలనలో సామాన్యుల మనుగడకు తీవ్ర విఘాతం కలుగుతోందని, ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పేరోజు త్వరలోనే ఉందన్నారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అధికారంలోకి వస్తే అందరికీ ఇళ్ళస్థలాలు, పట్టాలు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

ప్రజాశక్తి - తాడేపల్లి

తాము అధికారంలోకి వస్తే నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఇళ్ళస్థలాలు, పట్టాలు ఇవ్వడంతోపాటు ఇళ్ళు నిర్మించి ఇస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హామీనిచ్చారు. మంగళవారం ఉండవల్లి హరిజనవాడ కట్టమీద ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్దఎత్తున కరపత్రాలు పంపిణీ చేశారు. ఇంటింటికి తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ గతంలో అనేక మోసపూరిత వాగ్ధానాలతో ప్రస్తుత ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ప్రజలు అర్థం చేసుకొని మంచిని ఆదరించాలని కోరారు. తాడేపల్లి పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో నేటికి మంచినీటి సమస్య ప్రజలను వేధిస్తున్న సంగతి తమ దృష్టికి వచ్చిందని చెప్పారు.



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నారా లోకేశ్

అర్థరాత్రి కొన్ని ప్రాంతాల్లో మంచినీరు వదులుతున్నారని, నిద్రలు మానుకొని మంచినీటికోసం అష్టకష్టాలు పడాలా అని ప్రశ్నించారు. ఉండవల్లి ఎస్‌సి కాలనీలో అక్రమ క్వారీయింగ్ జరుగుతుందని ఆరోపించారు. చట్టాలను చుట్టాలుగా చేసుకొని భారీగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఎస్‌సి అగ్రికల్చర్ సీట్లకు దరఖాస్తు గడువు పెంపు

ప్రజాశక్తి-తాడికొండ

ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బిఎస్‌సి అగ్రికల్చర్,కమ్యూనిటీ సైన్స్ కోర్సులో ఎన్‌ఆర్‌ఐ కోటా సీట్ల భర్తీకి మూడో నోటిఫికేషన్ విడుదల చేసినట్లు విశ్వవిద్యాల రిజిస్ట్రార్ డా. జి.రామరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు నవంబరు 25 తేదీ వరకు గడువు పెంచినట్లు తెలిపారు. ఆయా కోర్సులో దరఖాస్తు కొరకు దరఖాస్తులను ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకుని నిర్ణీత గడువులోగా విశ్వవిద్యాలయానికి చేరేలా పంపించాలని సూచించారు.మరిన్ని వివరాలకు ఎఎన్‌జిఆర్‌యు.ఎసి.ఇన్ (angrau.ac.in) వెబ్సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.



కోవిడ్ ఫైటర్స్‌ను సత్కరిస్తున్న చైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్ అహ్మద్ ఖాన్

కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు అభినందనలు

ప్రజాశక్తి- మంగళగిరి

కోవిడ్ సమయంలో సుమారు 1453 మందికి అంత్యక్రియలు నిర్వహించి, ప్రతి రోజూ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న గుంటూరు కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్ అహ్మద్ ఖాన్ మంగళవారం మంగళగిరి మైనారిటీస్ కమిషన్ కార్యాలయంలో అభినందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు పఠాన్ ముజీబ్ భాష మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కోవిడ్ బారిన పడి మృతి చెందిన వారికి అంత్యక్రియ నిర్వహించామని, ప్రతిరోజు 300 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని, శుభ కార్యాలలో మిగిలిపోయిన భోజనాలను అనాథ శరణాయాలలో,రోడ్లపై బిక్షాటన చేస్తున్న వారికి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గుంటూరు పట్టణ ప్రాంతంలో ప్రజలకు అత్యవసర సమయాలలో వైద్యం అందించడానికి ఉచిత అంబులెన్స్ సర్వీస్‌ని కూడా ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కందుల శ్యామ్ కుటుంబసభ్యులకు నగదును అందిస్తున్న సురేష్‌కుమార్

పాత్రికేయుని కుటుంబానికి హార్వెస్ట్ ఇండియా చేయూత

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక ఐతానగర్‌కు చెందిన పాత్రికేయుడు కందుల శ్యామ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుంటుంబానికి ప్రముఖ సేవా సంస్థ హార్వెస్ట్ ఇండియా చేయూతనిచ్చింది. మంగళవారం సంస్థ అధినేత కత్తెర సురేష్‌కుమార్ శ్యామ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు రూ.25వేల నగదును ఆర్థికసాయంగా అందించారు. సంస్థ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా కుటుంబానికి చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో వైసిపి ఎస్‌సి విభాగం రాష్ట్ర నాయకులు సుద్దపల్లి నాగరాజు, దళిత సంక్షేమ పార్టీ అధ్యక్షులు తమనం భూషణం, బాప్టిస్టు చర్చి ప్రెసిడెంట్ మట్లపూడి సైమన్, కొండముది బోస్‌బాబు, డేవిడ్ గాంధీ, కందుల కల్యాణ్ పాల్గొన్నారు.

జెడ్‌పి ఆస్తులకు లీజుల ఖరారుకు ఆమోదం

పునః సమీక్షించాలన్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

స్టాండింగ్ కమిటీలో ఆమోదించి నిర్ణయం : జెడ్‌పిటిసిలు

సినీ నటుడు, సూపర్‌స్టార్ కృష్ణకు సమావేశం నివాళి



జడ్‌పి సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రజా పరిషత్ ఆస్తులను పారదర్శకంగా లీజులకు ఇచ్చి జిల్లా ప్రజా పరిషత్ ఆదాయం పెంపొందించేందుకు ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ హెనీ కత్తెర క్రిస్టినా తెలిపారు. మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం హెనీ క్రిస్టినా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, శాసన మండలి ప్రభుత్వ విప్ లు జంగా కష్ణ మూర్తి, డొక్కా మాణిక్య వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, శాసన మండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి, కెఎస్ లక్మణరావు పాల్గొన్నారు. సమావేశంలో తొలుత గుంటూరు జిల్లాకు చెందిన సినీ నటుడు సూపర్ స్టార్ కృష్ణ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటించారు. చైర్ పర్సన్ క్రిస్టినా ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ఉమ్మడి జిల్లాలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఆస్తులను పరిరక్షించడంతో పాటు అనధికారికంగా పరాధీనంలో ఉన్న ఆస్తులను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ అతిధి గృహాలను మరమ్మతులు చేసి కొన్ని ఇప్పటికే లీజులకు ఇవ్వడం జరిగిందని, మరి కొన్ని మరమ్మతులు చేసి లీజులకు ఇవ్వడానికి సిద్ధం చేస్తున్నామన్నారు. రేవులు, బల్లకట్టులు, వ్యవసాయ భూములు, క్వారీలు, చేపల చెరువులు బహిరంగ వేలం ద్వారా లీజులకు ఇస్తున్నామన్నారు. జగనన్న విద్యా జ్యోతి క్రింద ఉమ్మడి గుంటూరు జిల్లాలో పదవ తరగతి చదువుచున్న 36 వేల మంది విద్యార్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇసుక సీనరేజీ బకాయిలకు సంబంధించి రూ.12.8 కోట్లు ఇచ్చారని, మరో రూ. 15 కోట్లు పెండింగ్‌లో వుందని, వీటిని త్వరగా మంజూరు చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం శిధిలావస్థలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ భవనంను రూ.11 కోట్ల అంచనాతో నూతన భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో మౌళిక సౌకర్యాలు, మంచి నీరు, రహదారులు, విద్య, వైద్య సౌకర్యాలు మెరుగు పరచేందుకు జిల్లా పరిషత్ నుండి రూ. 9 కోట్లను 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి కేటాయించడం జరిగిందన్నారు. ఆస్తుల లీజులకు సంబంధించి పునః సమీక్ష చేయాలని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు కోరారు. ఈ అంశాన్ని వాయిదా వేయాలన్నారు. ఇదే అంశంపై అమరావతి ఎంపిపి హనుమంతరావు మాట్లాడుతూ లీజుల నిర్ధారణలో టెండరు ప్రక్రియ పాటించలేదన్నారు. తద్వారా అవినీతికి ఆస్కారం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ లీజులు చాలా తక్కువగా ఉన్నాయని వీటిపై సమీక్ష చేయాలన్నారు. అయితే ఈ అంశం స్టాండింగ్ కమిటీల్లో చర్చించి నిర్ణయం తీసుకున్నందున యథాతథంగా ఆమోదించాలని పలువురు జెడ్‌పిటిసిలు కోరారు. జిల్లా పరిషత్ ఆస్తుల లీజు, ఇతర అంశాలకు సంబంధించి 13 తీర్మానాల ప్రవేశపెట్టిన సిఇఓ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఆస్తుల లీజు సంబంధిత శాఖలు ఇచ్చిన అప్ సెట్ ధరలపై పారదర్శకంగా కేటాయించడం జరిగిందన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, డిసిఎంఎస్ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మీ, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవళ్ళ రేవతి, ఉమ్మడి గుంటూరు జిల్లాలోని జెడ్పీటీసీ, యంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై చర్యలు ఏవీ?

ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు

శాసన మండలి సభ్యులు కే.ఎస్. లక్మణ రావు మాట్లాడుతూ నకిలీ విత్తనాల వల్ల పంటలు నష్టపోతున్న రైతులకు పరిహారం అందించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. అచ్చంపేట, క్రోసూరు, పెదకూరపాడులో నకిలీ విత్తనాలు వల్ల పత్తి, వరి రైతులు నష్టపోయారని తెలిపారు. సంబంధిత విత్తన కంపెనీలపై ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. రైతులకు నష్టపరిహారం ఇప్పించాలన్నారు. కంపెనీలు భయపడేలా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను ఎన్యుమరేట్ చేసి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణ పనులు ప్రారంభానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డికి, స్థానిక శాసన సభ్యులు మేకతోటి సుచరితకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నానన్నారు. కాకుమానులోని సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహంలో ఉన్న నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. సమావేశానికి ఉమ్మడి గుంటూరు జిల్లాల్లోని జిల్లా ముఖ్య అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అచ్చంపేట జెడ్‌పిటిసి తుమ్మా విజయ ప్రతాప రెడ్డి మాట్లాడుతూ గంగాకావేరి కంపెనీ విత్తనాలు సాగు చేయడం వల్ల కాపు రాలేదని తెలిపారు. రైతులకు తగిన న్యాయం చేయాలన్నారు. వెంటనే నష్టపరిహారం అందించాలన్నారు. అధిక వర్షాల వల్ల జరిగిన నష్టంపై ఎమ్మెల్సీ లక్ష్మణరావు ప్రశ్నించగా పల్నాడు జిల్లాలో 23 వేల ఎకరాల్లో నష్టం జరిగిందని అధికారులు తెలిపారు. గుంటూరు జిల్లాలో ఇంకా ఎన్యుమరేషన్ పూర్తి కాలేదన్నారు. కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు, రుణాలు అంశంపై లక్ష్మణరావు ప్రముఖంగా ప్రస్తావించారు. పల్నాడు జిల్లాలో 33వేలకు గాను 40,270 మంది రైతులకు కార్డులు ఇచ్చినట్టు వ్యవసాయశాఖ అధికారి మురళీ తెలిపారు. 13.61 కోట్ల రుణాలు ఇచ్చినట్టు తెలిపారు. అమరావతి మండలంలో లంక భూములకు రైతు భరోసా రావడం లేదని ఎంపిపి హనుమంతరావు తెలిపారు. ఈ అంశంపై వివరాలు సేకరించాలని మంత్రి విడదల రజని అధికారులను ఆదేశించారు. రెంటచింతల ఎంపిపి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. శాసన మండలి ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ రైతులు పంటల సాగు కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయ కార్యక్రమాలపై వ్యవసాయ శాఖాధికారులు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కారంపూడి జెడ్‌పిటిసి షఫీ మాట్లాడుతూ వాణిజ్య ఉత్పత్తుల తయారీ సమయంలో ఖర్చుకు తగ్గ లాభాలతో ధరలు నిర్ణయిస్తున్నారని ఇదే అవకాశం రైతులకు కూడా ఎందుకు కల్పించకూడదని ప్రశ్నించారు.







ప్రముఖ సినీ నటులు ఘట్టమనేని కృష్ణ మృతికి సంతాపం తెలుపుతున్న జడ్‌పి సమావేశం

చుక్కల భూముల సమస్య పరిష్కరించాలి

పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



జిల్లాలో చుక్కల భూముల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రెవెన్యూ డివిజనల్, అధికారులు మండల రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వివిధ అంశములపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూములు రీ సర్వే జరుగుతున్న మండలాల్లో భూముల రీ- సర్వే ప్రక్రియ పూర్తిచేసి ఫైనల్ ఆర్ ఓ ఆర్ లు విడుదల చేయాలన్నారు. ఈ కేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. హౌసింగ్ శాఖకు సంబంధించి నిర్మితమవుతున్న గహాలలో లబ్ధిదారు మరణించినట్లయితే వారి కుటుంబ సభ్యులకు అందించే విధంగా ఆన్‌లైన్‌లో చేసిన మార్పుల వలన వారసత్వంగా వారి కుటుంబ సభ్యులకి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. 18న చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో గుంటూరు నుంచి వచ్చే మార్గం లోని మండలాలలో పోలింగ్ స్టేషన్లను సిద్ధంగా ఉంచాలని ఆయన సూచించారు. అదే విధంగా 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించేలా ప్రత్యేక డ్రైవ్‌లను రెండు మూడు రోజులు లో ఏర్పాటు చేయాలన్నారు. భూమి రీ సర్వే అయిన ప్రాంతాలలో సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ శ్యాం ప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ వసంత కుమార్, సర్వాన్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి నాగ శేఖర్ పాల్గొన్నారు.

ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ నందకిషోర్ ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా గుంటూరుకు చెందిన డాక్టర్ గార్లపాటి నందకిషోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంతకు ముందు ఐ.ఎం.ఎ లో బ్రాంచ్ అధ్యక్ష పదవి, ఎఫ్.బి.ఎస్ పథకం కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి పదవులు నిర్వహించారు. ఇ.ఎన్.టి.వైద్య నిపుణులు అయిన డాక్టర్ నంద కిషోర్ వివిధ వైద్య కళాశాలలో విభాగాధిపతిగా పనిచేశారు. నంద్యాలలో ఆదివారం ఈ ఎన్నికలు జరిగాయి. సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ కూడ అయిన డాక్టర్ నంద కిషోర్ అసోసియేషన్ కార్యక్రమాలలో ఎంతో క్రియాశీలకంగా ఉంటారు. జీవిత సహచరిని డాక్టర్ పి.ఎన్.ఎస్.హరిత, రమేష్ హాస్పిటల్స్‌లో కార్డియోలజిస్ట్‌గా పని చేస్తున్నారు. తన పదవి కాల సమయంలో అసోసియేషన్ ద్వారా వైద్యులకు, ప్రజలకు శక్తి వంచన లేకుండా సేవలు అందిస్తానన్నారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న మేయర్ కావటి మనోహరనాయుడు, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి తదితరులు

డిసెంబరు 23 నుంచి ప్రాపర్టీ షో

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గృహనిర్మాణ రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని ప్రజలు తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకోవడం కోసం అన్ని నిర్మాణాలను ఒకే వేదికపైకి తెస్తూ నారెడ్కో గుంటూరు వారి ఆధ్వర్యంలో శుభం కన్వెషన్ సెంటర్‌లో 10వ ప్రాపర్టీ షోను డిసెంబం23,24,25 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు అధ్యక్షులు బత్తుల సురేష్ బాబు తెలిపారు. ప్రాపర్టీ షోకు సంబంధించి బ్రోచర్‌ను ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మేయర్ కావటి మనోహర్ నాయుడు మంగళవారం రాత్రి ఎస్‌విఎన్ కాలనీ ఒక హోటల్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం నారెడ్కో అసోసియేషన్ కార్యదర్శి టి.యోగయ్య, ట్రజరర్ కొత్తమాసు నందు, ప్రాపర్టీ షో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఏషియన్ పెయింట్స్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక గోరంట్లలో నాగసాయి ఏజెన్సీ ఆధ్వర్యంలో ఏషియన్ పెయింట్ వారి బ్యూటిఫుల్ హోమ్స్ షోరూమ్‌ను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ అమిత్ సింగల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణాలలోని పలు గదులను అందంగా తీర్చిదిద్దేందుకు వీలుగా పెయింట్స్ , పేపర్స్ స్లీక్, మోడ్యులర్ కిచెన్, బాత్ సొల్యూషన్ టైల్స్, వుడెన్ ఫ్లోరింగ్ , బెడ్డింగ్ యూపీవీసీ డోర్స్ అండ్ విండోస్ ఫర్నిషింగ్స్‌ను తమ సంస్థ గుంటూరు వాసులకు అందుబాటులోకి తీసుకువచ్చినట్టు తెలిపారు. సుమారు 4 వేల గజల స్థలంలో బ్యూటిఫుల్ హెూమ్స్ అందంగా తీర్చిదిద్దుతామన్నారు. అందమైన ఇంటికి కావాల్సిన షాపింగ్ ఇక బ్యూటిఫుల్ హెూమ్స్ లోనే ఉన్నాయని చెప్పారు. వైస్ ప్రెసిడెంట్ శ్యామ్ స్వామి, జనరల్ మేనేజర్ అభిషేక్ జైన్, డివిజనల్ మేనేజర్ మిలిన్ పవర్, రిటైల్ డివిజన్ మేనేజర్ ఆయుష్ భారత్వజ్ , నాగ సాయి ఏజెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ హరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.